epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 316 ఎడిటర్ : విక్రం కుమార్ శనివారం 26, జులై 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల : రూ.5

### కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక పరీక్ష..

# డ్రోన్ మిసైల్ టెస్ట్

**ఎక్స్ లో వెల్లడించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్**

- డ్రోన్ నుంచి క్షిపణిని ప్రయోగిస్తున్న ఫొటోను పంచుకున్న మంత్రి
- డీఆర్డీవోతో పాటు క్షిపణి తయారీ సంస్థలకు అభినందనలు



2లో



### అపరిచితుడిలా

# వ్యవహరిస్తున్న రేవంత్..

**ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు**

- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

# మరో ఆరు నెలలు పొడిగింపు

- రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో తీర్మానం
- సభ ఆమోదం.. ఆగస్టు 13 నుంచి అమల్లోకి రానున్న పొడిగింపు
- ఫిబ్రవరి 13 వరకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన




2లో



### రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్

# ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం

2లో

### మాల్దీవులకు

# భారత్ అండ...

- రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం
- ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై25 : భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం

తరువాయి 2లో




### సీఎం కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను

# దత్తత తీసుకుంటానని వెల్లడి

- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి



అమరావతి, జూలై25 : ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక

తరువాయి 2లో




2లో

### 24 గంటలు, 365 రోజులు

# భారత్ అప్రమత్తంగా ఉండాలి

- పాకిస్థాన్ ఎలాంటి దుస్సహాసానికి ఒడిగట్టినా మన దళాలు అప్రమత్తంగా ఉండాలన్న సీడీఎస్
- ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ అప్‌డేట్‌గా ఉండాలని సూచన
- ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో మాట్లాడిన అనిల్ చౌహాన్

# సీఎం కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటానని వెల్లడి

బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమ య్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

భారతదేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎటువంటి దుస్సాహసానికి ఒడిగట్టినా మన దళాలు 365 రోజులు, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి చెందిందని, సైన్యం కూడా ఎప్పటికప్పుడు వ్యూహాత్మకత, కార్యాచరణ, నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి సైన్యం పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని సూచించారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫోటెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటారని అనిల్ చౌహాన్ అన్నారు. ఏం జరగబోతున్నా మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

# మెట్రో రైలు నిర్మాణంపై ప్రభుత్వం దూకుడు.. టెండర్లకు ఆహ్వానం

మెట్రో రైలు నిర్మాణంపై ప్రభుత్వం దూకుడు పెంచింది. తొలి దశ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈపీసీ ప్రాతిపదికన శుక్రవారం టెండర్లకు ఆహ్వానించింది. ఇందులో భాగంగా మెట్రో రైల్ కార్పొరేషన్ టెండర్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మూడేళ్ల కాలపరిమితిలో తొలిదశ నిర్మాణం పూర్తి చేయాలని సూచించింది. కాగా విశాఖతో పాటు విజయవాడలో మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వేగంగా అడుగులు వేసింది. ఇప్పటికే రూట్ మ్యాప్‌ను కూడా రెడీ చేసింది. భూసేరకణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా విశాఖలో మెట్రో రైలు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు టెండర్లను ఆహ్వానించింది. టెండర్ దక్కిన సంస్థలకు తొలి దశ పనులను



అప్పగించనుంది. ఇందులో భాగంగా టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

# కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక పరీక్ష.. డ్రోన్ మిసైల్ టెస్ట్

ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలో రక్షణ శాఖ కీలక ప్రయోగ పరీక్షను నిర్వహించింది. జిల్లాలోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్) లో జరిగిన ఈ పరీక్షకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. డ్రోన్ సాయంతో క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)వీ3 గా వ్యవహరిస్తున్నారు. ఈ క్షిపణిని తయారుచేసిన రక్షణ శాఖ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)తో పాటు ఇందుకు సాయం చేసిన ఎంఎస్ఎంఈ, స్టార్టప్ లను మంత్రి అభినందించారు. సంక్లిష్టమైన టెక్నాలజీని అర్థం చేసుకోవడంతోపాటు.. ఉత్పత్తి చేయగలిగే సత్తా భారత్‌కు ఉందని ఈ పరీక్ష నిరూపించిందన్నారు. ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలో డీఆర్‌డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రంలో ఈ పరీక్ష నిర్వహించారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించారు. దాదాపు 2,200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డీఆర్‌డీవో అధీనంలో ఉన్న అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్ఫేర్ రేంజ్ ను 201617లో ప్రారంభించారు. ఇక్కడ జరుగుతున్న ప్రయోగాలతో భారత్ డ్రోన్ యుద్ధతంత్రంలో ముందంజ వేస్తోంది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన మరో ఆరు నెలలు పొడిగింపు

కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 13 నుంచి ఇది అమల్లోకి రానుంది. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగనుంది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టగా, ఆమోదం లభించింది. కాగా, 2023 మే నెల నుంచి తెగల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడికిపోయిన విషయం తెలిసిందే. దీంతో రాజకీయ సంక్షోభం నెలకొంది. ఈ నేపథ్యంలో 2025 ఫిబ్రవరి 13న సీఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దాంతో కేంద్రం అదే రోజు అక్కడ రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించింది. అయితే, ఆ రాష్ట్ర ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనుంది. కాగా, రాష్ట్రంలో గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 250మందికి పైగా మృతిచెందగా, 60వేలకు పైగా మంది తమ ఇళ్లను వదిలిపెట్టి వెళ్లిపోయారు.

# ఏసీబీకి చిక్కిన మచిలీపట్నం ఆర్డీవో సీసీ త్రినాథ్



ఏసీబీ వలకు అవినీతి అధికారి చిక్కారు. లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యారు. మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయాన్ని అవినీతికి అడ్డగా మార్చేశారు. విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు ఆర్డీవో కార్యాలయంపై దాడి చేశారు. ఈ దాడిలో ఆర్డీవో క్యాంప్ క్లర్క్ త్రినాథ్ పట్టుబట్టారు. వ్యవసాయ భూమి మార్పిడి కోసం రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు రైడ్ చేసి అదుపులోకి తీసుకున్నారు. శాఖాపరమైన చర్యలకు ఆదేశించారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్



కామారెడ్డి, జూలై25: సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిరచాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిరదని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్ఠించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్‌ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# మాల్దీవులకు భారత్ అండ

కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్‌మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది.



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక





మట్టెవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సిఐ రామకృష్ణను వరంగల్ సిపి గారు హెడ్ కోటర్ కు అటాచ్ చేస్తూ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు ఆ స్థానంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ కోడూరి సుజాత గారు బాధ్యతలు చేపట్టారు

- సమయం న్యూస్, వరంగల్ రిపోర్టర్

# బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

* **బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి సరికాదు**
* **ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్ః తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా... బీసీ బిడ్డగా... ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే... తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెం



బ్లీలో ప్రవేశపెట్టి... కేంద్రానికి పంపిస్తే... బీజేపీ దాన్ని ఆపిందని... ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా... ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. నిన్న(గురువారం) దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ... ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని... వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని... సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.



# భూ ఆక్రమణ దారులపై కేసులు నమోదు

* **బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి**

పటాన్ చెరు(జిన్నారం), జూలై 25, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గల మినీ స్టేడియం స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన బొల్లారం పోలీసుస్టేషన్ శుక్రవారం లో జరిగింది. సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గల సర్వే నెంబర్ 254లో గల 4.24 ఎకరాల ప్రభుత్వ భూమిని, జిల్లా కలెక్టర్ 2017 సంవత్సరంలో ఇండోర్, అవుట్ డోర్ మినీ స్టేడియం ఏర్పాటు గురించి స్థలాన్ని కేటాయించడం జరిగింది.అట్టి భూమి లోనికి బొల్లారం గ్రామానికి చెందిన రాజగోపాల్, జీతయ్య, ప్రవీణ్ మరి కొంత మంది కలసి మినీ స్టేడియం భూమి లోకి అక్రమంగా ప్రవేశించడం జరిగింది. ఇట్టి భూమిలో ప్రభుత్వ అధికారులు పాతిన బోర్డును తొలగించి, ధ్వంసం చేశారు. అట్టి ప్రభుత్వం భూమిలో అక్రమంగా కంటైనర్ పెట్టి కబ్జాకు పాల్పడ్డారు. ఇట్టి విషయమై సంగారెడ్డి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ సీనియర్ అసిస్టెంట్ అభినయ్ కుమార్ ప్రశ్నించగా, అతనిని బెదిరించడం జరిగింది. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో అభినయ్ కుమార్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

* **సాలూర, బోధన్ లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్**

నిజామాబాద్, జూలై 25(సమయం న్యూస్).: అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర, బోధన్ మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి లు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త



రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు

*** కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ

నిజామాబాద్, జూలై 25(సమయం న్యూస్): జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లాలో ఇంకనూ 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవే క్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# మున్నూరు కాపు కులస్తులను రాజకీయంగా చిన్నచూపు తగదు

* **మున్నూరు కాపు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు**

శివ్వంపేట జూలై 25 (సమయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామా యంపేట, నర్సాపూర్ కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట కొల్చారం,



తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి, వీర్ కుమార్, పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్, ఏ కుశయ్య, ఏ రాజు, లతో పాటు కుల పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వరంగల్ ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షా నికి వరంగల్ అండర్ బ్రిడ్జ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతం పూర్తిగా జలమయం ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు నడిచి వెళ్లే జనం ఈ సమస్య ఇప్పటిది కాదు కొన్ని ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న చిరకాల సమస్య ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో నీళ్లు నిలవకుండా మరియు రోడ్లపై గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నాను

- సమయం న్యూస్, వరంగల్ రిపోర్టర్

## సంపాదకీయం

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ..!

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండిరచడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండిరచకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండిరచుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడిని సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఇచోడ, జూలై25(సమయం న్యూస్) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన ముక్రా బి, నవేగాం గ్రామాల్లో కలెక్టర్ తనిఖీ.. ఇచ్చోడ మండలం ముక్ర బీ, నవేగామ్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పేద ప్రజల గృహ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం క్రింద నేడు జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ప్రతి గృహ నిర్మాణం సమయపూర్వకంగా, స్థానిక వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, నాణ్యతతో కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ముక్రా బి , నవేగాం గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణంలో ఉన్న ఇళ్లను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్లను, స్థానిక సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, సిమెంట్, ఇటుక వంటి నిర్మాణ సామగ్రి సరఫరాలో ఆలస్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా జిల్లాలోని లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని, పనుల విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా లబ్ధిదారుల ఆశలు నెర వేరేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. నవేగాం లో మంజూరు ఇళ్లు 87, గ్రౌండింగ్:::45, బేస్మెంట్ LEVEL 27, రూఫ్ లెవెల్ 2. లబ్ధిదారుడు కండిషన్ల కు అనుగుణంగా అనగా షార్ట్ కాలమ్స్ తో , సిమెంట్ ఇటుక తో, 400 sft ki మించకుండా ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నందున లబ్ధిదారుడు గవాంకార్ సువర్ణ ను కలెక్టర్ సన్మానించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సలోని, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ అధికారులు, ఏ ఈ లు, తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

* ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి
* జడ్చర్ల మున్సిపాలిటీ లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు పరిశీలించిన కలెక్టర్




జడ్చర్ల జులై 25(సమయం న్యూస్) : డెంగ్యూ,మలేరియా,విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జడ్చర్ల పట్టణం లో 3 వార్డ్ గౌరీ శంకర్ కాలనీ,14 వ వార్డ్ నాగర్ కర్నూల్ రోడ్డు,,6 వ వార్డులలో పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది డ్రై డే కార్యక్రమాలు కలెక్టర్ స్థానిక ప్రజలను,మున్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రై డే సందర్భంగా 3 వ వార్డ్ గౌరీ శంకర్ కాలనీలో పర్యటించి మున్సిపల్ అర్.పి.లు,ఆశా,వార్డ్ అధికారులు పట్టణం లో ప్రజలకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు తెలుసుకున్నారు. పూల కుండీలు, పాత టైర్లు,కొబ్బరి బొండాలు, కూలర్ లలో నీరు నిలవ వుండకుండా తొలగించాలన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు.కేవలం మున్సిపాలిటీ మాత్రమే కాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిలవ వుంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. ఖాళీ ప్లాట్ లలో చెత్త చెదారం లేకుండా సంబంధిత ప్లాట్ యజమానికి నోటీస్ జారీ చేయాలని అన్నారు. నాగర్ కర్నూల్ రోడ్డు 14 వ వార్డ్ లో షాపుల ముందు వర్షా కాలంలో వరద నీరు రోడ్డు పైకి వస్తున్నట్లు కాలనీ వాసులు తెలుపగా వరద నీరు నిలిచి రోడ్డు పైకి రాకుండా డ్రెయినేజీ ద్వారా వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆరవ వార్డ్ కు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందిi.ఎన్ని రోజులలో నిర్మాణం పూర్తి అవుతుందని అడిగారు.. బిల్లులు వచ్చాయా అడిగి తెలుసుకున్నారు. ఆరవ వార్డ్ లో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఇంటి పక్కన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.. నిరుపయోగంలో ఉన్న పాత బస్ స్టాండ్ లో చెత్త,చెదారం,పిచ్చి పొదలు వలన దుర్వాసన వస్తున్నట్లు పరిసర ప్రజలు తెలిపారు. పాత బస్ స్టాండ్ లో వ్యర్థాలు,చెత్త తొలగించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల లో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి (ఏరియా ఆసుపత్రి) ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రి పక్కన నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించి నిర్మాణ ప్రగతి ని తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి ఓ పి,ఇన్ పేషంట్ ల నమోదు తెలుసుకున్నారు. జ్వర కేసుల గురించి ఆరా తీశారు వారికి ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.పాత ఆసుపత్రి నుండి మార్చురీ ని కొత్త ఆసుపత్రి కి షిఫ్ట్ చేయాలని సూచించారు.ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలు గురించి ఏమైనా ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

* ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను తనిఖీ చేసిన కలెక్టర్

జడ్చర్ల మండలం బాదేపల్లి గ్రామంలో అగ్రోస్ రైతు సేవా కేంద్రం2 గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు.గోదాం లో ఎరువుల నిల్వ స్టాక్ ను తనిఖీ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం2 లో 275 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు స్టాక్ వస్తూ ఉంటుందని తెలిపారు. అక్కడికి వచ్చిన రైతు తో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాలలో పంట సాగు చేస్తున్నారు అని అడిగారు రెండు ఎకరాల పొలం ఉందని, రెండు బస్తాలు ఎరువులు తీసుకున్నట్లు తెలిపారు. రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు, భూమి వివరములు తనిఖీ చేశారు పంట వేసిన రైతులకి పంటకు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాచంద్ర కళ,వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

* 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు, జూలై 25, సమయం న్యూస్ : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయలు మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి అభివృద్ధి కోసం జీహెచ్ఎంసీ కమిషనర్ గారిని కలిసిన ఎమ్మెల్యే ఎంఆర్ఆర్



మేడ్చల్ మల్కాజిగిరి, సమయం న్యూస్, జూలై 25 : ఈరోజు మల్కాజ్ గిరి నియోజకవర్గ వివిధ సమస్యల పట్ల GHMC కమిషనర్ RV KARNAN గారిని GHMC ప్రధాన కార్యాలయం లో కలిసి వినతి పత్రాలు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . మల్కాజ్గిరి నియోజకవర్గంలో AOC పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి త్వరితగతన చర్యలు తీసుకోవాలని , ఆర్కేపురం (ROB) ఫ్లైఓవర్ టెండర్ ప్రాసెస్ త్వరతగతిన పూర్తి చేసి పనులు చేపట్టాలని, హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ను ఎత్తివేయాలని, అల్వాల్ జొన్న బండ సర్వే నెంబర్ 22 మరియు 23 భూములు కబ్జా కాకుండా చూడాలని, నూతన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదనీ , సర్వేనెంబర్ 582 మరియు 583 లో ఉన్న భూములను పరిరక్షణ పరిరక్షించాలని, నూతన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదనీ, మచ్చ బొల్లారం డివిజన్ గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్, శ్రీనివాసిక, గంగా అవెన్యూ, కీర్తి నగర్, శాన్వీ విలాస్, కాశీపురం, MES కాలనీ,కీర్తి నగర్, MHR కాలనీ లలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని, నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ కు రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్ గా నామకరణం , అల్వాల్ అగ్నిమాపక కేంద్రానికి ఆర్కే నగర్ సబ్ స్టేషన్ కు అనుమతులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్యల పట్ల కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, సర్వే నరేష్, వివిధ కాలనీల వాసులు రాజశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, పడాల సుధాకర్, ప్రవీణ్, సంతోష్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

* **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
* **ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన**



పటాన్ చెరు, జూలై 25, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్ చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో HMWS అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల.. మహా గర్జన విజయవంతం చేయండి

* **ఎంఆర్పిఎస్ మండల నాయకులు విజయ్ కుమార్ మాదిగ**

కంగ్టి, జూలై 25, (సమయం న్యూస్) : ఈనెల 28న వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కంగ్టి మండల ఎంఆర్పిఎస్ ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగ, బాబు మాదిగ, సీమన్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సంగారెడ్డికి వస్తున్నారు. మండలాల్లోని ప్రతి గ్రామం నుండి వికలాంగులు వృద్ధులు ఒంటరిమహిళలు జిల్లా సన్నాహక సదస్సుకు తరలిరావాలి. వికలాంగులకు 6000 వేల పింఛను, వృద్ధులకు, వితంతువుకు ఒంటరిమహిళలకు 4000 రూపాయలు హెచ్ఐవి బాధితులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు పింఛన్ పెంచుతామని అప్పట్లో కాంగ్రెస్ పార్టీ మెనీ పోస్టలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి అని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

## ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సందర్భంగా
# ఫర్టీ9లో ఏఐ ఆధారిత మేల్ ఫెర్టిలిటీ టెస్టింగ్ ప్రారంభం

* **నటి లయ, ఫెర్టీ9 సేవ పొందిన దంపతులతో కలిసి తొలి సాంకేతిక మైలురాయిని ఆవిష్కరణ**



హైదరాబాద్ జులై25 (సమయం న్యూస్): ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం రోజున ఫర్టీ 9 ఫెర్టిలిటీ కొత్త అడుగు వేసింది. మగవారి వీర్యకణాలను ఏఐ టెక్నాలజీ ద్వారా పరీక్షించేందుకు లెన్స్‌హుక్ X12 ప్రో (lenshooke x12 pro) సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు సికింద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వెల్లడించింది. ప్రస్తుతం సంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో అత్యుత్తమ ఐవిఎఫ్ సెంటర్ గా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆరోగ్య సేవలో ఏఐ టెక్నాలజీని తీసుకురావడం ద్వారా సంస్థ మరింత సమర్థవంతంగా సేవలను అందించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి లయ అతిథిగా వచ్చారు. అలాగే ఫర్టీ 9 సేవల ద్వారా సంతాన సాఫల్యం పొందిన తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తల్లిదండ్రులుగా మారిన తమ కల గురించి, సక్సెస్ స్టోరీలను పంచుకున్నారు. సికింద్రాబాద్ కార్యక్రమంలో టు గెదర్ ఇన్ ఐవిఎఫ్ క్యాంపెయిన్ పేరుతో కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఫర్టిలిటీ రేట్ 1.9 కిందికి పడిపోయింది. వాస్తవానికి ఇది రీప్లేస్మెంట్ లెవెల్ 2.1 కంటే తక్కువ కావడం ఆందోళనలో పెంచుతుంది. ఫర్టిలిటీ ఏపీలో 1.7 తెలంగాణలో 1.8 కిందికి రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మగవారిలో ఇంఫెర్టిలిటీ సమస్యల పరిష్కారం కీలకంగా మారింది. డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ సమస్యలు ఎక్కువగా ఉండడం మిస్ క్యారేజ్ రేట్లు పెంచుతోందని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి చెప్పారు. అయితే ప్రస్తుతం సంస్థ తీసుకొచ్చిన ఏఐ టెక్నాలజీ ద్వారా నిమిషాల వ్యవధిలో వేల సంఖ్యలో వీర్యకణాలను పరిశీలించి డీఎన్ఏ లోపాలను గుర్తిం చవచ్చని తెలుస్తోంది. ఇది సమస్యకు సరైన చికిత్స అందించేందుకు తోడ్ప డుతుందని, అలాగే మగవారిలో వీర్యకణాల నాణ్యతను పెంచేందుకు తద్వారా సంతాన సమస్యలను పరిష్కరించవచ్చని డాక్టర్ జ్యోతి చెప్పారు. మగవారిలో సంతానానికి వీర్యకణాల నాణ్యత తక్కువగా ఉండటమే ప్రధాన కారణాల్లో ఒకటి. ప్రస్తుతం ఉన్న వైద్య పరీక్షల ద్వారా వీర్యకణాల డిఎన్ఏ లో లోపాలను గుర్తించడం కొంత కష్టతరంగా మారింది. టెస్టింగ్ సమయంలో మైక్రోస్కోప్ కింద ఆరోగ్యవంతంగా కనిపించే వీర్యకణాల్లో కూడా లోపాలు ఉండే అవకాశం ఉంది. ఈ సమస్యలు సంతాన సాఫల్యానికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాలు కొన్నిసార్లు టెస్టింగ్ సిబ్బంది చేసే తప్పుల వల్ల ఫలితాలను తారుమారు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాల్లో జరుగుతున్న పొరపాట్లను సమర్థవంతంగా అరికట్టేందుకు ఫర్టీ 9 ఏఐ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది కేవలం 6 నిమిషాల్లోనే ఒక్కో శాంపిల్ నుంచి 3 వేల వీర్యకణాలను పరీక్షించే సామర్థ్యం కలిగి ఉంది. వీర్యకణాల సంఖ్య మోటాలిటీ డిఎన్ఏ సమస్యలు వంటి వాటిని ఏకకాలంలో ఏఐ గుర్తిస్తుంది. దీని ద్వారా వైద్యులు ఆరోగ్యకరమైన వీర్యకణాలను ఐవిఎఫ్ చికిత్స కోసం ఉపయోగించడం సులభంగా మారుతుంది. ప్రస్తుతం సంతాన సాఫల్య సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు 50 శాతం కేసుల్లో మగవారిలోనే సమస్యలను గుర్తిస్తున్నారు వైద్యులు. అయితే 95% కేసుల్లో మహిళలే కన్సల్టేషన్ కోసం వస్తున్నారని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈవో వినేష్ గదియా చెప్పారు. అందుకే తాము ఏఐ ఆధారిత సెమన్ అనలైజర్ తీసుకొచ్చి ఖచ్చితమైన డేటాను ఉపయోగించి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. ఇలాంటి నూతన సాంకేతికత అనవసరమైన అడ్డంకులను తొలగిస్తూ దంపతుల్లో వైద్య విధానాలపై నమ్మకాన్ని పెంచుతుందని అన్నారు. టుగెదర్ఇన్ఐవిఎఫ్ క్యాంపైన్ కింద సంస్థ దంపతులకు అసెస్మెంట్ ప్యాకేజ్ కేవలం 599 రూపాయలకే అందిస్తోంది. సంతాన సాఫల్యం స్పెషలిస్ట్ తో కన్సల్టేషన్, అల్ట్రా సౌండ్, ఏ ఎమ్ హెచ్ టెస్ట్, సెవెన్ అనాలసిస్ ఇందులో అందించబడతాయని ఫర్టీ 9 ప్రకటించింది. వెంటనే చికిత్స ప్రారంభించాలనుకుంటున్న దంపతులకు ఐయూఐ చికిత్స కోసం 50 శాతం తగ్గింపు, ఐవిఎఫ్ చికిత్సపై 25% తగ్గింపు జూలై 31 వరకు అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. దీంతో ఫెర్టిలిటీ రంగంలో సరికొత్త అధ్యాయానికి ఫర్టీ 9 నాంది పలికింది. ఏఐ టెక్నాలజీ తో కచ్చితత్వం ద్వారా చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చింది.



## పి ఏ సి ఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇచ్చోడ, జూలై 25(సమయం న్యూస్): ఇచ్చోడ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం లో ఉన్న యూరియా నిల్వలను, పాస్ యంత్రాన్ని, సంఘానికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా నిల్వలు కనీసం నాలుగు రోజులకు సరిపడే విధంగా ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, నోటీసు బోర్డుపై ఎరువుల ధరలు, నిల్వల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలనీ, ఈ మేరకు సంఘ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజిగిరి, సమయం న్యూస్, జూలై 25 : ఈరోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన (LOC) చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. 1.మౌలాలి డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు వరుసగా రాజు కుమార్ LOC రూ.2,20,000 శివాన్షి శివ శంకర్ రూ.60,000, 2. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కి చెందిన సంతోష్ LOC రూ.2,00,000. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురుగేష్ అమినుద్దీన్ మేకల రాము యాదవ్ భాగ్యనంద్ రావు, మహేష్ నవాబ్ దినేష్, రాజు, కాశి యాదవ్, బాలస్వామి, జానకిరామ్, రామదాసు, చందు ఉష, వైశాలి, తదితరులు పాల్గొన్నారు.







# దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారు

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాల పల్లి జులై(సమయం న్యూస్) : దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని, అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాన్ గులల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాన్గుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాన్గులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు. అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. దివ్యాన్గుల సంక్షేమం సంక్షేమ శాఖ బాధ్యతని, సంక్షేమం, సౌకర్యాలు కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. దివ్యాన్గులకు పాఠశాలల్లో విద్యాబ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాన్గులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధి లో దివ్యాన్గులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబిలిటీఎస్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్‌జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో, ఐజినిష్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాన్గులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300 IERPs, ఎన్‌జీవోలు తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ డా. బి.వి. రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన మట్టెవాడ ఇన్స్ పెక్టర్

మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.



# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి



* జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
* విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి
* జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, జూలై 25(సమయం న్యూస్) : విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు. సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్, స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని, హై స్కూల్ లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి, అంగన్ వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు. ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టు లలో చాలా మంది వెనుకబడి ఉన్నారని , ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

కంగ్టి, 25 జూలై (సమయం న్యూస్) : లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ వారి ఆధ్వర్యంలో నేత్రం "Eye & ENT" CLINIC వారి సహకారంతో... ఉచిత కంటి చికిత్స శిబిరం కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో ఏర్పాటు చేయనున్నారు.ఈ యొక్క శిబిరంలో కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సకై బోధన్ లోని లయన్స్ క్లబ్ ఆసుపత్రికి పంపబడును. తేది:27.07.2025 నాడు ఉదయం:10 గంటల నుండి మధ్యాహ్నం:3:00గంటల వరకు తడ్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణము. సదావకాశాన్ని తడ్కల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## ప్రభుత్వ దవాఖానాలో అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలి

* రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి....
* అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండాలి.....
* జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...




సూర్యాపేట, జూలై25(సమయం న్యూస్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఆసుపత్రిలోని వివిధ శాఖలకు చెందిన హెచ్వోడిలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దావాఖానాకు వచ్చే పేషెంట్ల విషయంలో హౌస్ కీపింగ్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు నర్సింగ్ సూపర్డెంట్ హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్ పి హెచ్ ఐ ఎం ఎస్ నందు చేయాలని తెలిపారు. ఆసుపత్రి హెచ్ ఓ డి లు ఓపీలను జాగ్రత్తగా గమనించాలన్నారు వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని తెలిపారు ఓటి షెడ్యూల్ ప్రకారం అన్ని శస్త్ర చికిత్సలు, ఎం సి హెచ్ నందు డెలివరీలు ఎక్కువ జరిగేలా చూడాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే వ్యవహరించాలన్నారు టీబి రోగులు కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి మెరుగైన సేవలు అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ స్టోర్స్ విభాగం నందు మందుల స్టాక్ వివరాలు, ఆసుపత్రిలోని ఔషధ కమిటీ అత్యవసర ఔషధాలు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పేద ప్రజలకు ఎక్కువగా డబ్బులు వైద్యం విద్యకు ఖర్చవుతున్నావని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని తెలిపారు పీహెచ్సీ జిజిహెచ్ లకు రక్త పరీక్షల రిపోర్టులు ఆలస్యం కాకుండా ని విడుదల చేయాలని తెలిపారు సిటీ స్కాన్ ఎక్రేస్ విభాగం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు సదరన్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు బ్లడ్ బ్యాంకు నందు అవసరమైన అన్ని బ్లడ్ గ్రూపులు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు ఆసుపత్రిలోని సీసీ కెమెరాలు అన్ని నిర్వహణలో ఉండేటట్లుగా చూడాలన్నారు వారంలో మూడుసార్లు శాఖల హెచ్ ఓ డి లు సమావేశమై సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయలత, డాక్టర్ శ్రీకాంత్, అన్ని విభాగాలకు చెందిన హెచ్వోడీలు పాల్గొన్నారు.



## బైరామంగల గూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

జులై 25 (సమయం న్యూస్) : ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ శ్రీ రాజేష్ గుండ్లపల్లి గారి ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, మరియు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మెమోరీ టిప్స్, ఆరోగ్య సంరక్షణ, మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి విలువైన సమాచారం అందించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ సహకారంతో విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, మంచి అలవాట్లు, విలువలు, మరియు గుణాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే దిశగా అర్థవంతమైన సందేశాన్ని అందించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకురావడానికి మరియు సమాజంలో ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.



## నల్గొండలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస కార్యక్రమం

నల్గొండ, జూలై 25 (సమయం న్యూస్) : నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ 320E ఆధ్వర్యంలో యువ వికాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గోనా రెడ్డి, లయన్స్ క్లబ్ 320E డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ మదన్ మోహన్ రేపాల, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీ కోట్ల సాయికిరణ్, శ్రీ శశి పూర్ణ, శ్రీ ఎర్ర మాద శ్రీనివాస్, శ్రీ బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన శ్రీ కోట్ల సాయికిరణ్, యువత జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని సాధించే మార్గాలను వివరిస్తూ, ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి చర్చించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, మొబైల్ వినియోగంలో సమతుల్యతను పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం యువతలో చైతన్యాన్ని నింపి, వారిని సానుకూల దిశగా ప్రేరేపించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలిచిందని, యువతను సమాజంలో బాధ్యతాయుతంగా ముందుకు నడిపించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వక్తలు అభిప్రాయపడ్డారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

* వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హన్మకొండ జులై25(సమయం న్యూస్) : ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## వైద్య సేవలో MCH తీరు బాగుంది

* శానిటేషన్ సూపర్
* సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
* క్యాంపు లను నిర్వహించాలి
* వైద్యులు అందుబాటులో ఉండాలి
* సరిపడా మందుల నిల్వలు ఉండాలి
* తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు)తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు,





జనగాం జులై25(సమయం న్యూస్) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రం లో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. శుక్రవారం ప్రత్యేక అధికారి చంపక్ హిల్స్ లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ MCH లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ముందుగా op, చిన్న పిల్లల వార్డ్ లను పరిశీలించి.. ఎంత మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ ఏ సమస్య లతో ఇక్కడికి వచ్చారు అని డాక్టర్ లను అలాగే ఏ సమస్య తో ఇక్కడికి వచ్చారు,ఎక్కడి నుండి వచ్చారు,ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారు, టైమ్ కి మందులు ఇస్తున్నారా,డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా అని పెషేంట్ లను అడిగారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెషేంట్ తల్లిదండ్రులు మాట్లాడుతూ... జ్వరం రావడం తో తమ పిల్లలను ఇక్కడకు తీసుకొచ్చమని.. అడ్మిట్ అయిన నాటి నుండి నేటి వరకు మంచి వైద్యం అందడం తో తమ పిల్లలు బాగా కవర్ అయ్యారాని.. టైం కి ముందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్ కి వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం MCH కి సంబందించిన వివిధ విభాగల వైద్యులతో, సిబ్బంది తో ప్రత్యేక అధికారి, కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని... ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు . నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైల్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు.ప్రతీ గ్రామం లోసజావుగా శానిటేషన్ జరగాలని.. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. ఏమైనా. ఇబ్బందులు ఎదురైతే వెంటనే మా. దృష్టి కి తీసుకరావాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని... దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు బాగా పని చేస్తున్నారన్నారు. తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు. మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు... గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ... గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. టీబి ముక్త భారత్ అభియాన్ క్రింద ప్రతీ ఇంటికి వెళ్లి స్క్రినింగ్ చేస్తున్నారని.. ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. 3469 x ray లు, తెమడ పరీక్షలు 498, CyTB పరీక్షలు 677 మందికి చేయడం జరిగిందన్నారు. అలాగ పక్కాగా... పక్కాగా ఫీవర్ సర్వే కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ K మల్లిఖార్జున రావు DMHO, Dr నాగమణి ప్రిన్సిపల్ GMC, Dr రాజలింగం మెడికల్ సూపరింటెండెంట్, ప్రోగ్రాము ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు విస్తీర్ణంపై మంత్రి తుమ్మల సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు



రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేయడానికి ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిపాదించింది. పంటల వివరాల నమోదులో సార్ డాటా వినియోగించేందుకు యూనివర్సిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఇతర వసతులను ఉపయోగించుకోని సూచించారు. రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా ఆగస్టు, సెప్టెంబర్ పూర్తి చేయాలని అన్నారు. పంటల వివరాల నమోదు డాటాతో రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల బీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంతకు ముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను, సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రికి తెలియజేశారు. అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్ధవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మంత్రికి తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా.సమీరేందు మోహంతి, శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# జువైనల్ హోం నుంచి 5 గురు బాలలు జంప్.. మంత్రి సీతక్క సీరియస్



సైదాబాద్‌లోని జువనైల్ హోమ్ నుంచి మంగళవారం రాత్రి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటనపై రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను మంత్రి సీరియస్‌గా తీసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు సూపర్‌వైజర్లపై వేటు వేసినట్లు, సూపరింటెండెంట్‌కు మెమో జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జువనైల్ హోమ్‌లో అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో జువనైల్ వెల్ఫేర్ శాఖ అధికారులు మంత్రి సీతక్కకు ఈ ఘటనపై నివేదిక సమర్పించారు. జువనైల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రొబేషన్ సూపర్‌వైజర్ నవీన్ ఈ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురి ఆచూకీ లభించిందని అధికారులు మంత్రికి తెలిపారు. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకీ కనుగొనేందుకు పోలీసులు సహకారం తీసుకుంటున్నామని వారు వెల్లడించారు.

# రాహుల్‌గాంధీ క్యాస్ట్ ఏంటి..?



తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం పెంచిన రిజర్వేషన్లతోనే స్పష్టంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు అక్బరుద్దీన్, అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీలాంటి ముస్లింలకు కాకుండా పూర్తిగా బీసీలకే అందేలా వారికే న్యాయం జరిగేలా రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వేరే వారికి నీతులు చెప్పే ముందు రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, బీసీని ముఖ్యమంత్రిని చేయాలని సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లింలకు బీసీఈ పేరుతో 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని.. ఇలాంటి రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు రెండుసార్లు తీర్పునిచ్చినా సుప్రీంకోర్టుకు వెళ్లి మరీ స్టే తెచ్చుకుని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ముస్లింలకు 4 నుంచి 10 శాతానికి పెంచి.. బీసీలకు అన్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

**రాహుల్‌ది ఏ సామాజికవర్గం?**

కులగణన పేరుతో బీసీ జనాభాను భారీగా తగ్గించే ప్రయత్నం చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. 56 శాతం బీసీలని చెబుతూ.. వారిలో ముస్లింలను 10 శాతం చూపించిందని.. నిజమైన బీసీలు 46 శాతం మాత్రమే ఉన్నారని చెబుతున్నదని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎవరికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకుంటున్నదో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో చేతి వృత్తులపై ఆధారపడి పనిచేసే కులాలకు మాత్రమే రిజర్వేషన్లు అందించారని.. పీఎం నరేంద్రమోదీ తీసుకొచ్చిన 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లలోనూ ముస్లిం వర్గాలు లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు. మళ్లీ బీసీ రిజర్వేషన్లతో కలిపి ముస్లింలకు రాజ్యాంగ విరుద్ధంగా 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్ల పేరిట కుట్ర పన్నిన విషయం తెలిసిందేనని.. 150 మున్సిపల్ డివిజన్లు ఉంటే.. 50 సీట్లు బీసీలకు రిజర్వ్ చేశారని.. అందులో బీసీయేతరులైన మజ్లిస్ పార్టీకి చెందిన వారే గెలిచారని తెలిపారు. బీసీలను ఏదో ఉద్ధరించామన్నట్టు ఢిల్లీలో రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ భుజాలు చరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వేల కోట్లకు పడగలెత్తిన ఒవైసీ లాంటి వ్యక్తులతో మధ్యతరగతి బీసీ పేద కులాల నాయకులు ఎన్నికల్లో పోటీపడి గెలిచే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లాగా బీసీలకు అన్యాయం చేసేలా తూతూమంత్రపు సర్వేలు చేయబోమని.. తాము చేపట్టే కులగణన రాజ్యాంగ బద్ధం చేసి, భవిష్యత్తులో బీసీలకు న్యాయం చేస్తామని చెప్పారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోతున్నదని.. వరుసగా మూడోసారి కూడా రాహుల్ గాంధీని దేశ ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఓడిపోవడం ఖాయమని.. వంద మంది రాహుల్ గాంధీలు కాదు.. వెయ్యి మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా కాంగ్రెస్ గెలుపు అసాధ్యమని అన్నారు. రాహుల్‌గాంధీ ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానమంత్రిపై దిగజారిన వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని.. ఆయన నామినేటెడ్ ప్రధాని కాదు.. మూడుసార్లు ఆయనపై నమ్మకంతో ప్రజలు అధికారాన్ని అందించిన విషయం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్డేట్




రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1.73 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, 57 వేల ఇళ్ల పనులు వివిధ స్థాయిల్లో ఉన్నాయని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. స్లాబ్ పూర్తయిన ఇళ్లు సుమారు 8వేలు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే 5వేల ఇళ్ల నిర్మాణం పూర్తికానుందని, పెద్ద ఎత్తున గృహ ప్రవేశ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నట్లు వెల్లడించారు. రెండు నెలల క్రితమే లబ్ధిదారులకు ఇళ్లను మంజూరును చేయగా, వాటి పనులు ప్రారంభమై వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. మొదటివిడతలో నిరుపేదలకు (పూరెస్ట్ ఆఫ్ ది పూర్) ప్రాధాన్యతనిస్తూ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇళ్లను నిర్మించుకున్న వారికి ఇంతవరకు రూ.386.12 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ వారంలో సుమారు రూ.115 కోట్లను లబ్ధిదారులకు చెల్లించామని పేర్కొన్నారు. 20వేల ఇళ్ల రద్దు ప్రచారం అబద్ధం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో 360 డిగ్రీల్లో పరిశీలించిన తరువాతనే మంజూరు చేసినట్లు ఎండీ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ క్రమంలో పలు అంశాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులుగా ఎంపికైన సుమారు 12,700 మంది అభ్యంతరాలు గుర్తించగా ఆయా జిల్లా కలెక్టర్లతో వీటిపై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా నివేదిక తెప్పించామని తెలిపారు. ఇళ్లు మంజూరైన వీరిలో సుమారు 10,750 మంది గైడ్ లెన్స్ ప్రకారం అర్హులేనని తేలినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇంకా పరిశీలనలు జరుగుతున్నాయని, ఇంతవరకు నిబంధనలకు విరుద్ధంగా 1,950 మందికి ఇళ్లు మంజూరైనట్లుగా గుర్తించామని, వారి స్థానంలో అర్హులైన నిరుపేదలను గుర్తించాలని కలెక్టర్లకు సూచించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు మంజూరైన 1,950 మందిలో ఆర్సీసీ స్లాబ్ ఇంటిలో నివసిస్తున్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, గతంలోని పథకాల్లో ఇల్లు పొందిన వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరించారు. ఇవన్నీ కూడా ప్రాథమిక స్థాయిల్లోనే గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. 20 వేల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేసినట్లుగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# కేటీఆర్ వీరోచిత పోరాటానికి కారణం అదే: మంత్రి పొన్నం సెటైర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉనికి కోసం కేటీఆర్ చాలా సీరియస్‌గా పోరాటం చేస్తున్నారని అన్నారు. అధికారంలో పోయాకే ఆయన పోరాటంలో వేగం పెరిగిందని ఎద్దేవా చేశారు. కావాలనే నిత్యం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. BCని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్న కిషన్ రెడ్డికి తానూ ఓ సూచన చేయదలుచుకున్నాను.. తక్షణమే ఆయన కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి ఒక బీసీ వ్యక్తికి తన కేంద్రమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, కులాలు, వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా మెజార్టీ స్థానాలు గెలిచి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# 'చాలా థాంక్స్ రేవంతన్నా'.. మంత్రి సురేఖ హర్షం



వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు చెప్పారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో ఎస్తోనియా రాయబారి భేటీ



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎస్తోనియా రాయబారి మ్యారిమే లూప్ భేటీ అయ్యారు. మ్యారిమే లూప్ తోపాటు ఎస్తోనియాకు చెందిన ఉన్నత స్థాయి వాణిజ్య బృందంతో మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఈగవర్నెన్స్, డిజిటల్ హెల్త్ రికార్డులు, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ మరియు ఇతర రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిగాయి. ఎస్తోనియా ప్రపంచంలోనే ఈగవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో అద్భుత ప్రగతి సాధించిన దేశంగా గుర్తింపు పొందిందని శ్రీధర్ బాబు ప్రశంసించారు. తెలంగాణలో హెల్త్ డేటా డిజిటలైజేషన్‌లో ఇంకా ప్రారంభ దశలో ఉందని, ఎస్తోనియా యొక్క సాంకేతిక నైపుణ్యం, అనుభవాన్ని ఉపయోగించి ఈ రంగంలో పురోగతిని వేగవంతం చేసేందుకు సహాయం కావాలని కోరారు. సైబర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రీమియం లిక్కర్ తయారీ వంటి రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. సెప్టెంబర్‌లో ఎస్తోనియాను సందర్శించాలని రాయబారి మ్యారిమే లూప్ ఆహ్వానించగా, శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

# HCA జనరల్ సెక్రెటరీ దేవరాజ్ అరెస్ట్

హెచ్‌సీఏ అవకతవకల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ దేవరాజ్ ను శుక్రవారం సాయంత్రం సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో అక్కడికి వెళ్లి అరెస్ట్ చేశారు. దేవరాజు అరెస్ట్‌తో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య ఆరుకు చేరింది. ఇదిలా ఉంటే.. గంట క్రితమే ఈ కేసులో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు అయింది. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు సహా పలువురు మల్కాజ్‌గిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఈ పిటిషన్‌ను మల్కాజ్‌గిరి కోర్టు విచారించింది. హెచ్‌సీఏ ట్రెజరర్ శ్రీనివాస్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రెటరీ రాజేందర్‌కు బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు జగన్ మోహన్ రావును కస్టడీకి ఇవ్వాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.




# యాదాద్రికి వెళ్లే భక్తులకు బిగ్ అలర్ట్.. టికెట్ ధరలు పెంపు

తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో యాదిగిరిగుట్ట ఒకటి. ఈ ఆలయానికి రోజూ వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. భక్తుల తాకిడి భారీ స్థాయిలో పెరిగింది. తాజాగా యాదాద్రికి వచ్చే భక్తులకు ఆలయ అధికారులు కీలక సూచనలు చేశారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలు పెంచారు. ఇప్పటివరకు రూ.800 ఉన్న సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరను రూ.1000కి పెంచారు. ఈ మేరకు శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం భక్తుల భక్తిశ్రద్ధలకు మరోసారి సాక్ష్యం చెప్పింది. ఆలయ హుండీ లెక్కింపులో భారీగా ఆదాయం సమకూరింది. ఆలయ ఈఓ వెంకట్రావు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈసారి 41 రోజుల హుండీ లెక్కింపులో రూ.2 కోట్ల 45 లక్షల 48 వేల 023 రూపాయల నగదు లభించిందని తెలిపారు. కేవలం నగదు మాత్రమే కాదు, 38 గ్రాముల బంగారం, 2 కిలోల 800 గ్రాముల వెండిని కూడా భక్తులు సమర్పించినట్లు చెప్పారు.

## రికీ పాంటింగ్‌ను అధిగమించిన జో రూట్..



భారత్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగుల జాబితాలో రికీ పాంటింగ్‌ను (13,378)ను అధిగమించాడు. రూట్ 157 మ్యాచ్‌లు, 286 ఇన్నింగ్స్‌ల్లో 13,379 పరుగులతో ఉన్నాడు. రూట్ కంటే ముందు సచిన్ తెందుల్కర్ 15,921 పరుగులతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం మ్యాచ్ జరుగుతున్న ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో 1,000 పరుగులు పూర్తి చేసిన మొదటి బ్యాటర్‌గానూ రూట్ రికార్డ్ సృష్టించాడు.

*** టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితా**

1. సచిన్ తెందుల్కర్ 15,291 పరుగులు.. 200 మ్యాచ్‌లు.. 51 శతకాలు
2. జో రూట్ 13,379* పరుగులు.. 157 మ్యాచ్‌లు.. 38 శతకాలు
3. రికీ పాంటింగ్ 13,378 పరుగులు.. 168 మ్యాచ్‌లు.. 41 శతకాలు
4. జాక్వెస్ కలీస్ 13,289 పరుగులు.. 166 మ్యాచ్‌లు.. 45 శతకాలు
5. రాహుల్ ద్రవిడ్ 13,288 పరుగులు 154 మ్యాచ్‌లు.. 36 శతకాలు

**జో రూట్ ఇతర రికార్డులు**

* జో రూట్ అత్యధిక మ్యాచ్‌ల్లో (64) ఇంగ్లాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు
* అలాగే ఇంగ్లాండ్‌కు అత్యధిక మ్యాచుల్లో (27) కెప్టెన్‌గా విజయాలు అందించాడు
* ఇంగ్లాండ్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు 13,379* సాధించాడు
* నాలుగో వికెట్‌కు రికార్డు స్థాయి భాగస్వామ్యంలో (454) భాగమయ్యాడు
* లార్డ్స్‌లో అత్యధిక పరుగులు (2,166) చేసిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు
* లార్డ్స్‌లో అత్యధిక టెస్ట్ సెంచరీలు (8) చేసిన బ్యాటర్‌గానూ రికార్డు సృష్టించాడు

## భారత 'నాలుగో' బౌలర్‌కు ఎప్పుడూ గాయాలేనా?: నవ్‌జ్యోత్ సిద్ధూ



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో మూడో టెస్టు నుంచి భారత జట్టుకు గాయాలు సమస్యగా మారాయి. రిషభ్ పంత్ విషయం పక్కనపెడితే.. బౌలర్ల పరిస్థితీ ఇందుకు భిన్నం కాదు. ఇంగ్లాండ్ జట్టులో మాత్రం నాలుగో బౌలర్‌గా బెన్ స్టోక్స్ అదరగొట్టేస్తున్నాడు. లార్డ్స్‌లో తన జట్టును గెలిపించిన అతడు ఇప్పుడు మాంచెస్టర్‌లోనూ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇరుజట్ల మధ్య ఇదే అతిపెద్ద వ్యత్యాసమని మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సిద్ధూ వ్యాఖ్యానించాడు. సరైన నాలుగో బౌలర్ లేకపోవడం వల్ల ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడంలో భారత్ ఇబ్బందిపడుతోందని పేర్కొన్నాడు. "1884 నుంచి మాంచెస్టర్‌లో తొలుత బౌలింగ్ ఎంచుకున్న జట్టు విజయం సాధించిన దాఖలాలు లేవు. అయితే, బెన్ స్టోక్స్ మాత్రం ఫీల్డింగ్ తీసుకొని బౌలింగ్‌లో అదరగొట్టాడు. ఐదు వికెట్ల ప్రదర్శనతో భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. దీనినే పరిస్థితులకు అలవాటు కావడం అంటారు. ఇదే ఇంగ్లాండ్‌కు పెద్ద బలం. అలాగే ఆ జట్టు నాలుగో బౌలర్ బెన్ స్టోక్స్ ముఖ్యమైన వికెట్లు తీశాడు. కానీ, భారత జట్టుకొచ్చేసరికి పరిస్థితి వేరేలా ఉంది. ఇక్కడ గాయాలతో ఇబ్బందిపడుతున్నారు. కొన్నిసార్లు ఆకాశ్‌దీప్ వస్తాడు. మరికొన్నిసార్లు నితీశ్ రెడ్డి, శార్దూల్ వస్తాడు. ఇప్పుడు అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశాడు. అయితే, ఆకాశ్, నితీశ్‌తోపాటు బెంచ్‌పై ఉన్న అర్ష్‌దీప్ గాయపడ్డాడు. దీనిపై భారత మేనేజ్‌మెంట్ దృష్టి సారించాల్సిందే" అని సిద్ధూ వ్యాఖ్యానించాడు.

**వారి టెయిలెండర్లూ ఆడేస్తారు**

"భారత్ ఇంకా 34 ఓవర్లను పాత బంతితోనే బౌలింగ్ చేయాలి. కొత్త బంతి వచ్చేలోగా.. ఇంగ్లాండ్ ఇప్పుడున్న రన్‌రేట్‌తో కనీసం మరో 175 పరుగులు చేసే అవకాశం ఉంది. అదే జరిగితే భారత్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఇంగ్లాండ్ టెయిలెండర్లూ బాగానే ఆడతారు. కానీ, టీమ్‌ఇండియాకు ఒకేఒక్క ఛాన్స్ ఉంది. అదీ మూడోరోజు తొలి సెషన్. పిచ్‌ను సద్వినియోగం చేసుకొని వికెట్లు తీస్తే మళ్లీ కమ్‌బ్యాక్ చేయొచ్చు. ప్రపంచస్థాయి స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించి ఉంటే బాగుండేది. ఫాస్ట్ బౌలర్లు తీయలేని చోట స్పిన్నర్ (జడేజా) తొలి వికెట్ అందించాడు. ఇంగ్లాండ్‌కు మీడియం పేస్ ఆడటం వీక్‌నెస్ కాదు. సానుకూల దృక్పథంతో దూకుడుగా ఉంటేనే మ్యాచులు గెలిచేందుకు అవకాశాలు పెరుగుతాయి" అని సిద్ధూ వెల్లడించాడు.

## 'సైయారా' హిట్.. సందీప్ వంగాకు థ్యాంక్స్ చెప్పిన దర్శకుడు



ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణను సొంతం చేసుకుంది 'సైయారా'. చిన్న సినిమాగా విడుదలై ప్రశంసలు అందుకుంటోంది. ఈ చిత్రం విజయం సాధించడంపై సందీప్ వంగాకు దర్శకుడు మోహిత్ సూరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా విజయం సాధిస్తుందని మొదట నమ్మింది సందీప్ అని పేర్కొన్నారు. "'సైయారా'ను నమ్మిన మొదటి వ్యక్తి సందీప్ వంగా. బహిరంగంగా దీనికి మద్దతు ఇచ్చి పోస్ట్ పెట్టింది కూడా ఆయనే. నేను ఎంతో ఆరాధించే దర్శకుడు. ఆయన కథలను తెరకెక్కించే విధానమంటే నాకెంతో ఇష్టం. ఆయన నుంచే స్ఫూర్తి పొందుతాను. ఏ విషయాన్నైనా నిర్భయంగా చెబుతారు. దాన్ని నేను గౌరవిస్తాను. ప్రజల హృదయాలను హత్తుకునేలా సినిమాలు తీస్తారు. అందుకే ఆయన కథలకు అందరూ కనెక్ట్ అవుతారు. మీలాంటి వారి అడుగుజాడల్లో నడవడం నాకెంతో గర్వంగా ఉంది. ఎప్పటికీ మీకు అభిమానినే" అని సందీప్ వంగాకు ధన్యవాదాలు తెలిపారు. ఇక 'సైయారా' ట్రైలర్ రిలీజైన రోజే సందీప్ వంగా తన సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు. దీని మొదటిరోజు మొదటి షో చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సినిమా మోహిత్ సూరి చేసిన మ్యాజిక్ అని అన్నారు. ఎలాంటి ప్రచారం లేకుండా విడుదలైన 'సైయారా' భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. జులై 18న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ఇప్పటివరకూ దాదాపు రూ.150 కోట్లు వసూలు చేసింది.

# సినిమా

## రూ.7 కోట్లు కావాలే!



అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జాన్వీ కపూర్. వరుస ప్రాజెక్టులతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అటు బాలీవుడ్‌లోనూ.. ఇటు టాలీవుడ్‌లోనూ పలు మూవీస్‌లో నటిస్తూ బిజీగా ఉంది. ఎన్టీఆర్ దేవర మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ.. ఆ సినిమా సీక్వెల్‌లోనూ నటించనుంది. ప్రస్తుతం రామ్ చరణ్ మూవీ పెద్దిలో నటిస్తోంది. బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది. రెమ్యునరేషన్ విషయానికొస్తే.. దేవర మూవీకి రూ.5 కోట్లు అందుకున్న జాన్వీ.. పెద్ది సినిమాకు గాను రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలుగులో రెండో చిత్రానికే కోటి రూపాయలు పెంచిందని సమాచారం. ఇక అల్లు అర్జున్-అట్లీ కాంబోలోని ఓ రోల్ కోసం మేకర్స్ ఇటీవల జాన్వీ కపూర్‌ను సంప్రదించారట. దీంతో ఈ మూవీకి మరో కోటి పెంచేసి మొత్తంగా రూ.7 కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందట జాన్వీ. ఆమెను మూవీలోకి తీసుకుంటే.. ఉత్తరాదిలోనూ ఉపయోగం అవుతుందని మేకర్స్ భావిస్తున్నారట. అందుకే కాస్త రెమ్యునరేషన్ తగ్గించమని ఆమెతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కానీ ఈ భామ మాత్రం వెనక్కి తగ్గడం లేదని టాక్.

## టాలీవుడ్ టార్గెట్



'లవ్ టుడే' మూవీతో టాలీవుడ్‌కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పని లేదు. తొలి సినిమాతోనే అమ్మడు యూత్ అటెన్షన్ డ్రా చేసింది. యూత్‌ఫుల్ లవ్ స్టోరీతో కుర్రకారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. సక్సెస్ పరంగా ఆమె ట్రాక్ బాగుంది. కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ పాజిటివ్‌గా కనిపిస్తోంది. 'సింగిల్' తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ప్రస్తుతం ఈ అమ్మడు స్టార్ హీరోలతో నటించే పాతికేళ్ల వయసులో ఉంది. ఇక ఎత్తు విషయానికొస్తే.. ఎంత పెద్ద స్టార్ అయినా.. ఎంత హైట్ ఉన్నా సరే మ్యానేజ్ చేస్తానంటూ నమ్మకంగా చెబుతోంది. ఐదు అడుగుల ఎత్తున్న ఈ భామ.. తనకు హైట్ పెద్ద సమస్య కాదంటోంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కంటే కాస్త ఎత్తు తక్కువే అయినప్పటికీ.. కెమెరా యాంగిల్‌లో ఆమె కంటే ఇవానా ఎత్తుగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఇవానా టాలీవుడ్‌ను టార్గెట్ చేసి పని చేస్తున్నట్లు సమాచారం. త్రినాధరావు నక్కిన డైరెక్షన్‌లో ఓ చాన్స్ అందుకుందనే ప్రచారం జరుగుతోంది. తెలుగులో అవకాశాలు వస్తే ఇక్కడే బిజీ అవ్వాలని కోరుకుంటుంది. మంచి పెర్మార్మర్. యంగ్ హీరోయిన్‌గా బాగా సెట్ అవుతుంది. కెరీర్ ఇప్పుడే మొదలైనందున నిర్మాతలకు అందుబాటులో ఉంటుంది. మరి ఆమెకు టాలీవుడ్‌లో ఎంత మేర అవకాశాలు లభిస్తాయో చూడాలి.



కీర్తి సురేష్ ఇన్‌స్టాగ్రామ్‌లో కలలు కనే ఫోటోను షేర్ చేసింది. ఆమె చుట్టూ పచ్చదనం ఉన్న ఒక రాతిపై కూర్చుంది. ఆమె దుస్తులు నారింజ, ఆకుపచ్చ మరియు ఊదా రంగుల మృదువైన షేడ్స్ కలిగి ఉన్నాయి మరియు ఆమె భుజంపై ఊదా రంగు శాలువాను కప్పకుంది. ఆమె మోకాలిపై తల ఆనించి నేరుగా కెమెరాలోకి చూసింది. ఆమె క్యాప్షన్ ఇలా ఉంది, "ఊదా రంగు బాగుంది", మరియు ఆమె #UKRPromotions అనే హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించింది.

## హరిహర వీరమల్లు ఫస్ట్ డే



పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ హీరోహీరోయిన్లుగా వచ్చిన సినిమా హరి హర వీర మల్లు. ఈ మూవీ వరల్డ్ వైడ్ గా నిన్న రిలీజ్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా పాజిటివ్ రివ్యూస్ తో దూసుకెళుతోంది. రెండేళ్ల తర్వాత పవన్ స్క్రీన్ మీద కనపడటంతో ఫ్యాన్స్ సంతోషానికి అవధులు లేవు. పవన్ కూడా ప్రమోషన్స్ చేయడంతో ఈ చిత్రానికి భారీ హైప్ వచ్చి ఓపెనింగ్స్ వచ్చాయి. అంతేకాదు, అడ్వాన్స్ సేల్స్ తోనే రూ. 32 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. పవన్ కళ్యాణ్ సినీ కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయని అంటున్నారు. హరిహర వీరమల్లు మొదటి రోజు కలెక్షన్లు 43.8 కోట్లు. పవన్ గతంలో నటించిన సినిమాల్లో ఇదే టాప్ లో ఉంది. వకీల్ సాబ్ 40.10 కోట్లు, భీమ్లా నాయక్ 37.15 కోట్లు, అదే విధంగా బ్రో సినిమాకు 30.5 కోట్ల ఫస్ట్ డే కలెక్షన్లు వచ్చాయి. హరిహర వీర మల్లు మొత్తంగా 45 కోట్ల వరకు వసూలు చేసిందని టాక్. ఈ కలెక్షన్స్ బాక్సాఫీస్ సమాచారం మాత్రమే. చిత్ర బృందం హరిహర వీరమల్లు మొదటిరోజు కలెక్షన్స్ ప్రకటించాల్సి ఉంది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.